TRUTH | PEOPLE | NATION

ప్రజల పక్షం.. ప్రజా స్వరం..

# రిపబ్లిక్ హిందుస్థాన్

REPUBLIC HINDUSTHAN TELUGU DAILY

NEWS VIEWS FOR A BETTER TOMORROW

సత్యం కోసం.. సమాజం కోసం.. భారతం కోసం..

సంపుటి: 2 సంచిక: 134 | శనివారం26 సెప్టెంబరు 2026 | ఆదిలాబాద్ | హైదరాబాద్ | ఎడిటర్ : రాఠోడ్ రాజు | పేజీలు :4 | వెల: రూ.2.00

### స్టాలిన్ గారూ, ఈ కేసుపై నోరు విప్పండి

## సీఎం విజయ్ ఆగ్రహం

**వీరమణి లైంగిక వేధింపుల కేసుపై నోరు విప్పాలన్న విజయ్**

**డీఎంకే హయాంలోనే కేసును తొక్కిపెట్టారని తీవ్ర ఆరోపణలు**

**ఈ విషయంలో డీఎంకే, ఏఐఏడీఎంకే కుమ్మక్కయ్యాయని విమర్శ**

**ఉప ఎన్నికల ప్రచారంలో స్టాలిన్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేసిన సీఎం విజయ్**




2వ పేజీలో...

తమిళనాడు రాజకీయాలు మరోసారి రసవత్తరంగా మారాయి. ప్రముఖ గ్రానైట్ వ్యాపారి ఆర్. వీరమణిపై నమోదైన లైంగిక వేధింపుల కేసు విషయంలో ముఖ్యమంత్రి విజయ్, డీఎంకే అధినేత ఎం.కే. స్టాలిన్పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "స్టాలిన్ గారూ, ఈ ఉదంతంపై మీ మౌనాన్ని వీడండి" అంటూ డిమాండ్ చేశారు. అక్టోబర్ 6న జరగనున్న ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విజయ్, డీఎంకే ప్రభుత్వంపై

# బాలాపూర్ గణేష్ లడ్డూ వేలం

### 39 లక్షలకు దక్కించుకున్న సామ ప్రణీత్ రెడ్డి



**హైదరాబాద్25:** ఆర్బన్ రియాలిటీ గ్రూప్కి చెందిన 35 ఏళ్ల వ్యాపారవేత్త సామ ప్రణీత్ రెడ్డి, రికార్డు స్థాయిలో రూ. 39,00,000/- (నలభై లక్షల రూపాయలు) వేలంలో వేసి పవిత్రమైన బాలాపూర్ గణేష్ లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నారు. హైదరాబాద్లోని వనస్థలిపురానికి చెందిన సామ ప్రణీత్ రెడ్డి, ఇటీవల అమెరికా (జూ) నుండి తిరిగి వచ్చి 'ఆర్బన్ గ్రూప్స్' పేరుతో తన వ్యాపారాన్ని ప్రారంభించారు. శుక్రవారం ఉదయం బాలాపూర్ గణేష్ చివరి పూజా కార్యక్రమం అనంతరం క్రేన్ సహాయంతో బాలాపూర్ గణేషుడ్ని మినీ ట్రక్కుపైకి ఎక్కించి,ఉదయం 7గంటలకు గ్రామ ప్రదక్షిణ నిర్వహించారు. ఉదయం 9:00 గంటలకు ప్రదక్షిణ పూర్తి చేసుకుని.. బాలాపూర్ గ్రామ బొడ్రాయి దగ్గరకు గణేష్ విగ్రహాన్ని తీసుకువచ్చారు. . ఉదయం 9:30 గంటలకు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణేష్ లడ్డూ వేలం పాట కార్యక్రమం ప్రారంభమయింది. లడ్డూ వేలం తర్వాత హుస్సేన్ సాగర్కు బాలాపూర్ గణేష్ ను తరలించారు. 18 కిలోమీటర్లపాటు బాలాపూర్ గణేష్ శోభాయత్ర కొనసాగింది. . ఖైరతాబాద్ గణేశుడి తర్వాత భాగ్యనగరంలో అందరి దృష్టినీ ఆకర్షించేది బాలాపూర్ గణేశుడి లడ్డూ వేలం పాట. ఇక్కడి లంబోదరుడి చేతిలో ఉండే లడ్డూ వేలం పాటతో ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుంటోంది. లడ్డూను ఎవరు దక్కించుకుంటే వారింట సిరిసంపదలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. అందుకే గణేశుడి లడ్డూ వేలం పాట కోసం సర్వత్రా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. గతంలో లడ్డూ దక్కించుకున్న 32 మందితో పాటు ఈసారి కొత్తగా 8 మంది భక్తులు వేలంలో పాల్గొన్నారు.

## ఓట్ల తొలగింపుపై బీజేపీ కుట్ర..

### మహేష్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు

**అర్హులైన ఓటర్లకూ నోటీసులిస్తున్నారని విమర్శ**

**గతంలో పలుమార్లు ఓటు వేసిన వారినీ ఇబ్బంది పెడుతున్నారని ఆరోపణ**

**సీఈసీ పదవి నుంచి జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాలని డిమాండ్**

**అర్హులందరికీ ఓటు హక్కు ఉండాలన్న మహేశ్ గౌడ్**



2వ పేజీలో...

అర్హులైన ఓటర్ల పేర్లను తొలగిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. పౌరు లకు నోటీసులు ఇచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. నిజామా బాద్లో గణేశ్ నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ డిమాండ్ చేసి నట్టుగా ఎన్నికల సంఘం ప్రధాన అధికారి వెంటనే

## దీన్ దయాళ్ ఆలోచనలే వికసిత్

# భారత్కు దిక్సూచి...



**దీన్ దయాళ్ జయంతి సందర్భంగా మోదీ నివాళి వ్యక్తి ప్రగతి సమాజ హితంతో ముడిపడి ఉండాలన్నదే దీన్ దయాళ్ సిద్ధాంతమని వెల్లడి అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలనేదే అంత్యోదయ లక్ష్యమని వ్యాఖ్య**

స్వదేశీ భావజాలంతో దేశాభివృద్ధికి ప్రత్యేక దృక్పథాన్ని అందించిన మహనీయుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని ప్రధాని మోదీ కొనియాడారు. ఆయన ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ స్ఫూర్తే బీజేపీకి తమ ప్రభుత్వాల నిర్ణయాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. వ్యక్తి ప్రగతి సమాజం నుంచి వేరుగా కాకుండా, సమాజ హితంతో ముడిపడి ఉండాలన్నదే దీన్ దయాళ్ సిద్ధాంత సారమని చెప్పారు. ప్రకృతిని దెబ్బతీయకుండా సమాజం పురోగమిం చేలా అభివృద్ధి నమూనా ఉండాలని ఆయన ఆలోచనలు చెబుతాయని వివరించారు. దీన్ దయాళ్ జయంతి

2వ పేజీలో...

## హైదరాబాద్లో మన్మోహన్ సింగ్ విగ్రహం..

### ఆవిష్కరించనున్న సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ గచ్చిబౌలిలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు**

**ఆయన జయంతి సందర్భంగా శనివారం ఆవిష్కరించనున్న సీఎం రేవంత్ రెడ్డి**

**మన్మోహన్ సింగ్ దేశానికి, తెలంగాణకు చేసిన సేవలను స్మరించుకున్న మంత్రి పొన్నం**

**ఆయన నాయకత్వంలోనే ఉపాధి హామీ, ఆర్టీఐ వంటి చట్టాలు వచ్చాయని వెల్లడి**

**తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మన్మోహన్ పాత్ర చారిత్రాత్మకమని కొనియాడిన ప్రభుత్వం**



మాజీ ప్రధానమంత్రి, ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా హైదరాబాద్లో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. నగరంలోని ఐటీ కారిడార్ అయిన గచ్చిబౌలి విప్రో సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన ఈ కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం (సెప్టెంబరు 26) ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను హైదరాబాద్

2వ పేజీలో...

## రాహుల్, రేవంత్ కు సుప్రీం తీర్పు చెంపపెట్టు

**దానం అనర్హతతో ఒక వికెట్ ఔట్.. మరిన్ని పడుతయ్**

**పార్టీ ఫిరాయింపులతో ప్రజాతీర్పు కాలరాయాలని చూశారు**

**ఎక్స్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం**

**ఎన్నికల సంఘం నియంతృత్వ ధోరణి సరికాదు**

**ముగ్గురు ఎన్నికల కమిషనర్లలో ఇద్దరు పదేపదే**

**అభ్యంతరాలు చెప్తే పనితీరును సరిదిద్దాల్సి ఉన్నది**

ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పార్టీలు, రాజ్యాంగ సంస్థలు, పౌర సంఘాలు, సుప్రీంకోర్టు కలిసి ముందుకు రావాలి : కేటీఆర్ ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత వ్యవహారంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ, సీఎం రేవంత్రెడ్డికి చెంప పెట్టు అని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. అనర్హత నుంచి తప్పించుకో నేందుకు దానం నాగేందర్ చేసిన ప్రయత్నాన్ని సుప్రీంకోర్టు తిరసరిం చిందని,



2వ పేజీలో...

హైకోర్టు ఇచ్చిన అనర్హత తీర్పును సమర్థిస్తూ స్పష్టమైన నిర్ణయం వెలువరించిందని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## యూపీఐ లావాదేవీలపై చార్జీలు..


### వినియోగదారులకు భారం లేదన్న నిర్మలా సీతారామన్

**ఎండీఆర్ చార్జీలపై వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్న నిర్మల**

**ఈ చార్జీలు కేవలం వ్యాపారులకు మాత్రమే పరిమితమని స్పష్టీకరణ**

**నిబంధనలపై అవగాహన లోపం వల్లే అపోహలు వ్యాపిస్తున్నాయని వ్యాఖ్య**

యూపీఐ డిజిటల్ చెల్లింపులపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) చార్జీలు విధించనున్నారనే ప్రచారంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టత ఇచ్చారు. ఈ అంశంతో సాధారణ ఖాతాదా రులు లేదా వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి జేబుపై ఎలాంటి అదనపు భారం పడదని తెలిపారు. రూ.2,000కు మించిన కొన్ని నిర్దిష్ట డిజిటల్ లావాదేవీలకు ఎండీఆర్ వర్తించినా, అది వినియోగదారులకు కాద ని, వ్యాపారులకే పరిమితమని మంత్రి చెప్పారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ మేరకు స్పష్టతనిచ్చారు.ఎండీఆర్ అనేది కేంద్ర ప్రభుత్వం వసూలు



2వ పేజీలో...

## మాజీ ప్రధాని డాక్టర్. మన్మోహన్ సింగ్

### విగ్రహావిష్కరణ ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్



2వ పేజీలో...

**హైదరాబాద్ 25:** భారత మాజీ ప్రధానమంత్రి, ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్. మన్మోహన్ సింగ్ గారి కాంస్య విగ్రహాన్ని నేడు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఐటీ కారిడార్లో విప్రో సర్కిల్ వద్ద ఆవిష్కరించనున్న నేపథ్యంలో విగ్రహ ఏర్పాటు పనులను హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు.ఈ సందర్భంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేసుకున్నారు.డాక్టర్ మన్మోహన్ సింగ్ భారతదేశ ఆర్థిక ప్రగతికి దిశానిర్దేశం చేసిన మహోన్నత ఆర్థికవేత్త, మాజీ ప్రధానమంత్రి అని అన్నారు. 1991లో ఆర్థిక మంత్రిగా ఆయన చేపట్టిన ఆర్థిక సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థలో కీలకమైన మార్పులకు దోహదపడ్డాయని పేర్కొన్నారు. 2004 నుంచి 2014 వరకు ప్రధానమంత్రిగా దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ఆర్థిక స్థిరత్వం కోసం ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.ప్రజలకు హక్కులు, అవకాశాలను ××

### ఖైరతాబాద్ బడా గణేశుడి వద్ద బందోబస్తు

## ఏర్పాట్లను పరిశీలించిన సీపీ వీసీ సజ్జనర్



**హైదరాబాద్25:** నగరంలో వినాయక నిమజ్జనోత్సవాలు, శోభాయాత్రను అత్యంత ప్రశాంత వాతావరణంలో, వైభవంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరఫున అన్ని రకాల పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు నగర పోలీస్ కమిషనర్ శ్రీ వీసీ సజ్జనర్ తెలిపారు. ఖైరతాబాద్ బడా గణేశ్ నిమజ్జన సన్నాహాలను శుక్రవారం ఆయన ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అంతకుముందు పోలీస్ అధికారులతో కలిసి బడా గణేశుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం సీపీ మీడియాతో మాట్లాడుతూ.. ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనంతో పాటు, బాలాపూర్

R. HINDUSTAN
రిపబ్లిక్ హిందుస్థాన్
తెలుగు దినపత్రిక
RNI REG.NO. TELTEL/2021/83468



## దీన్ దయాళ్ ఆలోచనలే వికసిత్ భారత్కు దిక్సూచి...

మొదటిపేజీ తరువాయి...

సందర్భంగా ఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అభివృద్ధి ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తి వరకు చేరడమే అంత్యోదయ లక్ష్యమని మోదీ గుర్తుచేశారు. ఏకాత్మ మానవతావాదాన్ని వివరిస్తూ, వ్యక్తి ఎదుగుదలతో పాటు సమాజం, ప్రకృతి, దేశం మధ్య సమతుల్యత ఉండాలని దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించారని ప్రధాని పేర్కొన్నారు. కేవలం ఆర్థిక వృద్ధే అభివృద్ధి కాదని, అందులో సామాజిక సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ కూడా భాగస్వామ్యం కావాలని ఆయన భావించినట్లు తెలిపారు. పేదల సంక్షేమం. సమాజంలోని అట్టడుగు వర్గాల సాధికారత, పర్యావరణ సమతుల్యతకు ప్రాధాన్యమిస్తూ తమ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని మోదీ వివరించారు. ఈ ఆలోచనల స్ఫూర్తితోనే సమగ్ర అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యంగా 'వికసిత్ భారత్' నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు.

## మాజీ ప్రధాని డాక్టర్. మన్మోహన్ సింగ్

### విగ్రహావిష్కరణ ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

మొదటిపేజీ తరువాయి...

విస్తరించే దిశగా ఆయన ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం వంటి కీలక చట్టాలు, కార్యక్రమాలు అమలులోకి వచ్చాయని మంత్రి తెలిపారు. దేశ నిర్మాణంలో డాక్టర్. మన్మోహన్ సింగ్ సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. మన్మోహన్ సింగ్ మార్గదర్శకత్వంలో పనిచేసే అవకాశం నా అదృష్టండాక్టర్. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో పార్లమెంట్ సభ్యుడిగా ఆయన మార్గదర్శకత్వంలో పనిచేసే అవకాశం తన ప్రజా జీవితంలో ఎంతో గర్వకారణమైన విషయమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## ఖైరతాబాద్ బడా గణేశుడి వద్ద బందోబస్తు

# ఏర్పాట్లను పరిశీలించిన సీపీ వీసీ సజ్జనర్



నుంచి హుస్సేన్సాగర్ వరకు సాగే ప్రధాన శోభాయాత్ర నిర్విఘ్నంగా సాగేలా చర్యలు చేపట్టామన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ, విద్యుత్, జలమండలి సహా అన్ని ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ ముందస్తు ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు వివరించారు. బందోబస్తు నిమిత్తం దాదాపు 20 వేల మంది సిబ్బందిని విధుల్లోకి దించినట్లు వెల్లడించారు. శోభాయాత్రను నిరంతరం పర్యవేక్షించేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. ఊరేగింపు సాగే ప్రధాన మార్గాల్లోని దాదాపు 10 వేల సీసీ కెమెరాలను బంజారాహిల్స్లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ (టీజీఐసీసీసీ)కు అనుసంధానించామని, అక్కడి నుంచే అధికారులు నిఘా ఉంచుతారని తెలిపారు. మహిళలు, యువతుల భద్రతకు పెద్దపీట వేస్తూ మూడు షిఫ్టుల్లో 26 'షీ-టీమ్స్' బృందాలు రద్దీ ప్రాంతాల్లో నిరంతరం విధుల్లో ఉంటాయన్నారు. నిమజ్జనోత్సవం సందర్భంగా నగర ట్రాఫిక్ విభాగం ఎప్పటికప్పుడు జారీ చేసే ట్రాఫిక్ మార్గదర్శకాలను ప్రజలు గమనిస్తూ, అందుకు అనుగుణంగా తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని సూచించారు. నిమజ్జన పర్వాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా ముగించేందుకు పోలీసు యంత్రాంగం నిరంతరం శ్రమిస్తోందని.. నగర ప్రజలంతా శాంతియుత వాతావరణంలో, ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకోవాలని సీపీ సజ్జనార్ పిలుపునిచ్చారు.

# హైదరాబాద్లో మన్మోహన్ సింగ్ విగ్రహం..

## ఆవిష్కరించనున్న సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి...

ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ విగ్రహం కేవలం ఒక స్మారక చిహ్నం కాదని, దేశ నిర్మాణంలో మన్మోహన్ సింగ్ పోషించిన పాత్ర, ఆయన ఆర్థిక దార్శనికత, నిస్వార్థ ప్రజాసేవ, నిరాడంబర నాయకత్వ లక్షణాలను భవిష్యత్ తరాలకు గుర్తుచేసే ఒక శాశ్వత ప్రతీక అని ఆయన అభివర్ణించారు. మన్మోహన్ సింగ్ పేరు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పొన్నం కొనియాడారు. 1991లో ఆర్థిక మంత్రిగా ఆయన ప్రారంభించిన సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థలో కీలక మార్పులకు బాటలు వేశాయని గుర్తుచేశారు. 2004 నుంచి 2014 వరకు ప్రధానమంత్రిగా దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం, ఆర్థిక స్థిరత్వం కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆయన హయాంలోనే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం విద్యా హక్కు చట్టం వంటివి అమల్లోకి వచ్చాయని తెలిపారు. తెలంగాణ ప్రజల దశాబ్దాల ఆకాంక్ష అయిన ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. 2009లో ప్రక్రియ ప్రారంభించాలని నాటి యూపీఏ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం నుంచి 2014లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు కేంద్రంలో మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వం చారిత్రాత్మక పాత్ర పోషించిందని ఆయన వివరించారు. రాష్ట్ర ఏర్పాటులో యూపీఏ ప్రభుత్వం, మన్మోహన్ సింగ్ పాత్రను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా గుర్తించిందని ఆయన తెలిపారు. ప్రధానిగా మన్మోహన్ సింగ్ మార్గదర్శకత్వంలో ఎంపీగా పనిచేయడం తన రాజకీయ జీవితంలో గర్వకారణమని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# తూప్రాన్లో మావోయిస్టు లేఖ కలకలం..

### ఇద్దరు అరెస్ట్




**మెదక్ సెప్టెంబర్ 25 :** మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో పోలీస్ స్టేషన్, మున్సిపల్ కార్యాలయం ముందు ఎర్రబట్టపై మావోయిస్టు హెచ్చరికలు రాసినా కేసులో తూప్రాన్ మండలానికి చెందిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎస్పీ శ్రీనివాసరావు వివరాలను వెల్లడించారు. గత 16వ తేదీన మేడారం సమ్మక్క- సారక్క దేవాలయంలో రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో అక్కడ కూడా మావోయిస్టు హెచ్చరికలతో పాటు కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ నుంచి స్పందన రాకపోవడంతో తిరిగి తూప్రాన్ పోలీస్ స్టేషన్, మున్సిపల్ కార్యాలయానికి ఎర్ర ఎర్రబట్టపై హెచ్చరికల కరపత్రాన్ని నిందితులు కట్టారని ఎస్పీ తెలిపారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా సోషల్ మీడియా, వ్యూస్ కోసం డబ్బు సంపాదనే ధ్యేయంగా మావోయిస్టు పేరును వాడుకోవడానికి తూప్రాన్ మండలం నాగులపల్లికి చెందిన మధు, చింతకింది శ్రీధర్ పథకం వేసినట్లు తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసి శుక్రవారంకోర్టులో హాజరు పరిచామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పి నరేంద్ర గౌడ్, ఎస్సై గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్, రేవంత్ కు సుప్రీం తీర్పు చెంపపెట్టు

మొదటిపేజీ తరువాయి...

ప్రజాతీర్పును గౌరవించకుండా పార్టీ ఫిరాయింపుల ద్వారా ప్రజల మద్దతును కాజేయాలని రాహుల్, రేవంత్ భావించారని విమర్శించారు. స్పీకర్ వ్యవస్థను అడ్డుపెట్టుకుని ఫిరాయింపుదారులను కాపాడుకోవచ్చన్న యత్నాలకు గట్టి ఎదురుదెబ్బ తగిలిందని చెప్పారు. న్యాయ సహాయం పొందండి ఎమ్మెల్యేల చోర్.. రాహుల్ ఖైరతాబాద్ ప్రజలు త్వరలో తమ తీర్పును ఇవ్వబోతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. మూడేండ్ల మోసం, విఫలమైన హామీలు, ప్రజలకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోకపోవడం, పాలనా వైఫల్యాల పై స్పష్టమైన తీర్పును చెప్పనున్నారని తెలిపారు. దానం నాగేందర్ అనర్హతతో ఒక వికెట్ పడిందని, ఇక ముందు మరిన్ని వికెట్లు పడుతాయని పేర్కొన్నారు. రాహుల్గాంధీని ఉద్దేశించి కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'నా మాట గుర్తుపెట్టుకోండి.. ఎమ్మెల్యేల చోర్' అంటూ ఘాటుగా విమర్శించారు. కొత్త చట్టాలను పరిశీలించండి నిరంకుశుగా ఎన్నికల సంఘం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యంగా చెప్పుకొనే మన దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ఎన్నికల సంఘం తీరు నియంతృత్వ ధోరణిలోకి వెళ్తున్నదని కేటీఆర్ ఆందోళన వ్యక్తంచేశారు. ముగ్గురు ఎన్నికల కమిషనర్లలో ఇద్దరు పదేపదే అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నప్పుడు, ఈసీ పనితీరును సరిదిద్దాల్సిన అవసరం ఉన్నదని ఆయన అభిప్రాయపడ్డారు. ముగ్గురిలో ఇద్దరు ఒక నిర్ణయానికి వ్యతిరేకంగా ఉన్నప్పుడు అది మెజారిటీ కాదా? అని ప్రశ్నించారు. ఇప్పటివరకు మెజారిటీ అంటే ఇదే కదా.. ఇప్పుడు దాని నిర్వచనం కూడా మారుతున్నదా అని నిలదీశారు. ఓటర్ల నమోదు, ఓట్ల తొలగింపు, తొలగించిన ఓట్లను తిరిగి చేర్చడం వంటి అంశాల్లో సందేహాలకుతావిచ్చేలా నిర్ణయాలు తీసుకుంటే.. 'అసలు మనం ఇంకా ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా?' అని కేటీఆర్ అనుమానం వ్యక్తంచేశారు. తెలంగాణాలో ఒకే ఒక సార్.. కేసీఆర్ 'సర్' ప్రక్రియలో భాగంగా పెద్ద సంఖ్యలో ఓట్లు తొలగించడంపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. 'తెలంగాణాలో బీఆర్ఎస్ గెలిచిన స్థానాల్లోనే అత్యధిక ఓట్ల తొలగింపులు ఉండటం ఆశ్చర్యం కలిగించలేదు' అని ఎద్దేవా చేశారు. తెలంగాణలో ప్రస్తుతం ఒకే పోరాటం జరుగుతున్నదని.. ఒకవైపు కేసీఆర్, మరోవైపు మిగతా అందరు ఉన్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ను ఓడించేందుకు కాంగ్రెస్, బీజేపీలు కలిసి అనైతిక, అక్రమ, బహిరంగంగా ప్రకటించని కుమ్మకు రాజకీయాలకు పాల్పడ్డాయని కేటీఆర్ ఆరోపించారు. ఇప్పుడు ఆ కుమ్మకులోకి ఎన్నికల సంఘం కూడా చేరుతున్నట్టు కనిపిస్తున్నదని వ్యాఖ్యానించారు. రాజకీయ వార్తలు చదవండి 'దేఖ్లేంగే' వైబ్.. కేటీఆర్ ఆసక్తికర పోస్టు హైదరాబాద్లో ట్యాంక్బండ్పై గణేశ్ శోభాయాత్రలో కేసీఆర్ పాటలకు యువత ఊగిపోతున్నది. 'దేఖ్ంగే' వైబ్స్ ప్రాంతానికి ఉ ర్రూతలూగిస్తున్నది. ఈ క్రమంలో కేటీఆర్ గురువారం 'ఎక్స్'లో ఆసక్తికర పోస్ట్ చేశారు. ఓ వైపు కేసీఆర్ నిర్మించిన సచివాలయం, మరోవైపు దేశంలోనే అతి పెద్దదైన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం.. మధ్యలో హుస్సేన్సాగర్లో గణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న ఫొటోను పోస్ట్ చేశారు. ఐకానిక్ ల్యాండ్ మార్లు కనిపించేలా ఉన్న దృశ్యాన్ని ప్రస్తావిస్తూ.. 'దేఖ్ంగే' వైబ్, ఐకానిక్ ల్యాండ్మార్లు కనిపిస్తున్నాయి.. హైదరాబాద్లో ఈ సమయంలో నాకు తెలిసిన ఒకరు మాత్రం సంతోషంగా లేరు' అని ఎద్దేవా చేశారు.

# యూపీఐ లావాదేవీలపై చార్జీలు..

## వినియోగదారులకు భారం లేదన్న నిర్మలా సీతారామన్

మొదటిపేజీ తరువాయి...



చేసే పన్ను, సెస్ లేదా సర్చార్జ్ కాదని... ఆ మొత్తం ప్రభుత్వ ఖజానాకు వెళ్లదని స్పష్టం చేశారు. బ్యాంకులు, పేమెంట్ గేట్వేలు వంటి డిజిటల్ చెల్లింపు వ్యవస్థ నిర్వహణకు సంబంధించిన ఖర్చుల కోసం ఈ రుసుము ఉంటుందని వివరించారు. ఎండీఆర్ నిబంధనలపై అవగాహన లోపం వల్లే అనవసర అపోహలు వ్యాపిస్తున్నాయని అన్నారు. ఇప్పటికే డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా జరిగే చెల్లింపుల్లో వ్యాపారులు ఇలాంటి రుసుములను భరిస్తున్నారని గుర్తుచేశారు. యూపీఐ చెల్లింపుల విషయంలోనూ ఈ చార్జీని కస్టమర్లపైకి నెట్టే అవకాశం ఉండదని మంత్రి తేల్చిచెప్పారు. డిజిటల్ చెల్లింపులను ఉపయోగించే ప్రజలకు సేవలు ఉచితంగానే, ఎప్పటిలాగే అంతరాయం లేకుండా అందుబాటులో ఉంటాయని తెలిపారు. తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు గందరగోళానికి గురికావొద్దని సూచించిన ఆమె, ఎండీఆర్ ద్వారా వసూలయ్యే సొమ్ము డిజిటల్ పేమెంట్ నెట్వర్క్ నిర్వహణలో భాగస్వామ్యమైన బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థల వ్యవస్థాపక వ్యయాలకే ఉపయోగపడుతుందని వివరించారు.

## ఓట్ల తొలగింపుపై బీజేపీ కుట్ర..

### మహేష్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి...

పదవి నుంచి తప్పుకోవాలని అన్నారు. లేక పోతే వారిని ప్రభుత్వం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో పుట్టిన పౌరులకు, గతంలో పలుమార్లు ఓటు వేసిన వారికి కూడా నోటీసులు ఇస్తూ ఇబ్బంది పెడుతున్నారని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా చూడాలని అన్నారు. నిజామాబాద్లో గణేశ్ నిమజ్జనం అతి పెద్ద పండుగల్లో ఒకటని మహేశ్ కుమార్ చెప్పారు. గణనాథుడిని సాగనంపుతూ రాష్ట్రం వ్యవసాయం, ఆరోగ్యం, విద్య సహా అన్ని రంగాల్లో ముందుకు సాగాలని కోరుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తిగా అందాలని ఆకాంక్షించారు. మరోసారి ప్రజల ఆశీర్వాదం కాంగ్రెస్కు ఉండాలని కోరుకున్నామని చెప్పారు.

## నిమజ్జనంపై మంత్రి పొన్నం ఏరియల్ పరిశీలన

**హైదరాబాద్ 25:** నగరంలో అత్యంత వైభవంగా సాగుతున్న వినాయక నిమజ్జన శోభాయాత్ర సరళిని, భద్రతా ఏర్పాట్లను నగర ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతాధికారులతో కలిసి ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. శుక్రవారం బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో బయలుదేరిన వీరు.. హుస్సేన్సాగర్ పరిసరాలతో పాటు నగరంలోని ప్రధాన ఊరేగింపు మార్గాలను, భక్తుల రద్దీని, ట్రాఫిక్ సరళిని వీక్షించారు. ఈ ఏరియల్ సర్వేలో మంత్రి తో పాటు రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనర్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూల స్పందన



**కరీంనగర్ సెప్టెంబర్ 25:** ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ తెలిపారు. శుక్రవారం కరీంనగర్లోని టీఎన్జీవోల సంఘ భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దసరా సందర్భంగా రెండు డీఏలు, సంక్రాంతి నాటికి మరో డీఏ విడుదలకు ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. సిపిఎస్ పై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి మూడు నెలల్లో నివేదిక తీసుకోవడం, పిఆర్సి నివేదికపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవడం, ఈహెచ్ఎస్ సేవలను వేగవంతం చేయనున్నట్లు ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపారు. హామీలను నిర్ణీత కాలంలో అమలు చేయాలని జేఏసీ కోరుతుందని స్పష్టం చేశారు. ఈ నెల 30న కరీంనగర్ కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి సీఎం రానున్న నేపథ్యంలో ఉద్యోగ సంఘాల తరఫున ఘన స్వాగతం పలకాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో దారం శ్రీనివాస్ రెడ్డి, మడిపల్లి కాళీచరణ్ గౌడ్, సంగెం లక్ష్మణ్ రావు తదితర ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# స్టాలిన్ గారూ, ఈ కేసుపై నోరు విప్పండిసీఎం విజయ్ ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి...



నిప్పులు చెరిగారు. "2025 అక్టోబర్లో, డీఎంకే హయాంలోనే ఈ కేసుకు సంబంధించి ఫిర్యాదు అందిన ప్పటికీ, వారు నిందితులను రక్షించేందుకు వాస్తవాలను తారుమారు చేశారు. తగిన ఆధారాలు లేవనే సాకుతో కేసును మూసివేశారు" అని విజయ్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో డీఎంకే, ఏఐఏడీఎంకే పరస్పరం సహకరించుకున్నాయని, అందుకే ఆ రెండు పార్టీలు నోరు మెదపడం లేదని విమర్శించారు. తన తల్లిని విమర్శించినా సహిస్తానని, కానీ తమిళనాడులోని మహిళా లోకాన్ని అవమానిస్తే ఊరుకోనని స్పష్టం చేశారు. డీఎంకే శ్రేణులు, వారి కుటుంబ సభ్యులు ఇటువంటి అనైతిక చర్యలను ప్రోత్సహిస్తున్నారని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. మైనర్ బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఆరోపణలతో జెమ్ గ్రానైట్స్ చైర్మన్ ఆర్. వీరమణితో పాటు, ఆయనకు సహకరించిన శాంతి, మహేంద్ర సింహన్లను 2026 ఆగస్టులో పోలీసులు అరెస్టు చేశారు. 2025 లో ఓ సామాజిక కార్యకర్త విడుదల చేసిన వీడియో ఫుటేజ్తో ఈ ఉదంతం వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. అయితే, ప్రస్తుత టీవీకే ప్రభుత్వ హయాంలో ప్రత్యేక పోక్సో కోర్టు గతంలోని క్లోజర్ రిపోర్టును తిరస్కరించి, పునర్విచారణకు ఆదేశించింది.

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు



**సూర్యాపేట జిల్లా25:** కోదాడ పట్టణ పరిధిలోని 211 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కల సాకారమవుతోందని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలని అధికారులు సూచించారు. ఎనిమిదో వార్డులో ఇండ్లు మంజూరైన భూక్య శాంతి, భూక్య నాగమణి, భూక్య రమణమ్మ, చలిగంటి నాగలక్ష్మి కొమ్మూరు లావణ్య, మాలోతు ప్రమీల లకు వార్డు కౌన్సిలర్ ఉదయశ్రీ హరిప్రసాద్ ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

R. HINDUSTAN
రిపబ్లిక్ హిందుస్థాన్
తెలుగు దినపత్రిక

# అమృత్ 2.0 పనులను వేగవంతం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



**,మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబరు 25:** ప్రజలకు నిరంతరం శుద్ధమైన త్రాగునీటిని అందించే లక్ష్యంతో చేపట్టిన అమృత్ 2.0 పథకం పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొనసాగుతున్న అమృత్ 2.0 పథకంలో భాగంగా నస్పూర్‌లోని ఆర్‌కే-6 వద్ద నిర్మిస్తున్న 1 వేయి కిలోలీటర్ల సామర్థ్యం గల ఎలివేటెడ్ లెవల్ సర్వీస్ రిజర్వాయర్, హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్మిస్తున్న 1 వేయి 500 కిలోలీటర్ల సామర్థ్యం గల ఈ.ఎల్.ఎస్.ఆర్. నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పనులను నిర్దేశిత ప్రమాణాలు, నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. పనులలో జాప్యం లేకుండా అదనపు కార్మికులను సమీకరించి, శ్రామిక బలాన్ని పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన త్రాగునీటి సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. అనంతరం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భావన సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో అధికారులు, ఎల్.పి.జి. డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలకు ఎల్.పి.జి. గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్యాస్ సరఫరాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన కార్యాచరణ ప్రకారం వినియోగదారుల ఈ-కెవైసి ప్రక్రియను పూర్తి చేయాలని, నిర్ణీత గడువులోగా ప్రక్రియ పూర్తి చేసేలా వినియోగదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ కె.హరిత



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 25:** వానాకాలం సీజన్‌లో ధాన్యం కొనుగోలు కోసం జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. అక్టోబరు 1 నుంచి జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సూచించారు. ఈ సీజన్‌లో సుమారు 23,900 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి వ్యవసాయ విస్తరణ అధికారులు, సహకార శాఖ, ఐకేపీ సిబ్బంది, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను ఎత్తైన, చదునైన ప్రదేశాల్లో, ప్రధాన రహదారులకు సమీపంలో ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులకు తాగునీరు, నీడ, వెలుతురు వంటి మౌలిక వసతులు కల్పించాలన్నారు. కేంద్రాల్లో తగినన్ని గోనె సంచులు, ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు, డ్రయర్లు అందుబాటులో ఉంచాలని, ప్రతి కేంద్రంలో రెండు ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తగిన సంఖ్యలో హమాలీలను అందుబాటులో ఉంచాలని, 17 శాతం లోపు తేమతో, తాలు, దుమ్ము లేకుండా ధాన్యాన్ని తీసుకొచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ధాన్యాన్ని క్రమపద్ధతిలో కొనుగోలు చేసి, తూకం వేసిన అనంతరం కేటాయించిన మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యం నిల్వకు అవసరమైన గోదాములను ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వసతులు, గోనె సంచులు, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, డ్రయర్లు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, మద్దతు ధర, సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ తదితర వివరాలను రైతులకు తెలియజేసేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. కొనుగోలు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రక్రియను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, జిల్లా పౌరసరఫరాల అధికారి వాజీద్, జిల్లా సహకార అధికారి, ఐకేపీ ఏపీఎంలు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# నవజాత శిశువు మృతితో కుటుంబానికి పరామర్శ

## రిమ్స్ అగ్నిప్రమాదంలో మృతి చెందిన చిన్నారి కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు అందజేత



**సిర్పూర్(యు), సెప్టెంబరు 25:** ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో నవజాత శిశువు మృతి చెందిన ఘటనలో లింగాపూర్ మండలం కంచన్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మూలగూడ గ్రామానికి చెందిన దుర్గాబాయి--మారుతి కుటుంబాన్ని శుక్రవారం ఐటీడీఏ పీవో మకరందు పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మూలగూడ గ్రామంలో చిన్నారి కుటుంబాన్ని పరామర్శించిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు లింగాపూర్, ఆసిఫాబాద్ జిల్లా

సోమవారం రాత్రి రిమ్స్ ఆసుపత్రిలో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన మూలగూడ గ్రామానికి చెందిన చిన్నారి కుటుంబాన్ని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుక్రవారం పరామర్శించారు. ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలం మూలగూడ గ్రామానికి చేరుకున్న ప్రాజెక్టు అధికారి, చిన్నారి తల్లిదండ్రులను కలిసి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారి మృతి పట్ల ప్రాజెక్టు అధికారి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రిమ్స్ ఆసుపత్రిలో జరిగిన అగ్ని ప్రమాదంలో చిన్నారి మృతి చెందడంతో బాధిత కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం తరఫున మంజూరైన రూ.5 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును ప్రాజెక్టు అధికారి చిన్నారి తల్లిదండ్రులకు అందజేశారు. ప్రభుత్వం తరఫున అందుతున్న ఆర్థిక సహాయాన్ని కుటుంబ అవసరాలకు వినియోగించుకోవాలని సూచించారు. బాధిత కుటుంబ పరిస్థితిని అధికారులు సైతం పరిశీలించి, వారికి అందాల్సిన ప్రభుత్వ సహాయ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రాజెక్టు అధికారి సంబంధిత అధికారులను సూచించారు. కుటుంబానికి ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయాన్ని నిబంధనల ప్రకారం అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించినందుకు అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పీవీటీవీ ఆత్రం భాస్కర్ , ఎంపీడీఓ, మండల వ్యవసాయ అధికారి, ఏఈ (హౌసింగ్) తదితర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా ఖజానా అధికారిగా హమిద్రా ఖాన్



పెద్దపల్లి, సెప్టెంబరు 25: జిల్లా ఖజానా అధికారిగా హమిద్రా ఖాన్ శుక్రవారం ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించారు. మంథని డివిజన్ ఖజానా కార్యాలయంలో సహాయ ఖజానా అధికారిగా పనిచేస్తున్న ఖాన్ ను డిప్యూటేషన్‌పై జిల్లా ఖజానా అధికారిగా నియమిస్తూ రాష్ట్ర ట్రెజరీ శాఖ సంచాలకులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా హమిద్రా ఖాన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కె. హరిత నేతృత్వంలో ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కార్యాలయ అధికారులు, ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఖజానా శాఖ కార్యాలయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అవకతవకలు తేలితే వదిలేది లేదు..!

**రూ.2.17 కోట్ల పనులపై సామాజిక తనిఖీ**

**రూ.3.04 లక్షల రికవరీకి ఆదేశం**

**పంచాయతీ కార్యదర్శికి షోకాజ్ నోటీసులు**



**,సిర్పూర్(యు) 25:** మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీసులో శుక్రవారం 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఎంపీడీవో రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని డీఆర్‌డీవో పీడీ బానోత్ దత్తారాం పర్యవేక్షించారు. మండలంలో రూ.2.17 కోట్ల విలువైన అభివృద్ధి, సంక్షేమ పనులపై జరిగిన సామాజిక తనిఖీ నివేదికను అధికారులు వెల్లడించారు. తనిఖీలో గుర్తించిన అవకతవకలకు సంబంధించి రూ.3.04 లక్షలు రికవరీ చేయాలని పీడీ ఆదేశించారు. సీతాగొంది గ్రామపంచాయతీ కార్యదర్శి విధుల్లో నిర్లక్ష్యం వహించినట్లు తనిఖీలో గుర్తించడంతో షోకాజ్ నోటీసు జారీ చేశారు. ప్రజావేదికకు గైర్హాజరైన మరో పంచాయతీ కార్యదర్శిపై పీడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యానికి షోకాజ్ నోటీసు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. సామాజిక తనిఖీ ప్రజావేదికలకు అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా హాజరై సహకరించాలన్నారు.



గ్రామపంచాయతీల్లో ఏడు రకాల రిజిస్టర్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడంపై పీడీ దత్తారాం అసంతృప్తి వ్యక్తం చేశారు. రికార్డులను నిబంధనల ప్రకారం పక్కాగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గ్రామాల్లో నాటిన మొక్కల్లో సుమారు 35 శాతం ఎండిపోయినట్లు సామాజిక తనిఖీలో గుర్తించామని తెలిపారు. ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని టీఏలను ఆదేశించారు. లింగాపూర్, సిర్పూర్(యు) మండలాల్లో కూరగాయల మార్కెట్ షెడ్లు, బస్‌స్టాప్‌లు, డీఆర్‌డీవో భవనాలు, అదనపు తరగతి గదులు నిర్మించనున్నట్లు పీడీ తెలిపారు. ఆయా నిర్మాణాలకు అవసరమైన స్థలాలను గుర్తించి వివరాలు అందించడంలో సర్పంచులు సహకరించాలన్నారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్‌రావు మాట్లాడుతూ అధికారులు, సర్పంచులు సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పరం సహకరించుకోవాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలోని వాటర్‌షెడ్ అధికారి అంజనేయులు, ఎంపిడీవో రవిందర్, తనిఖీ బృందలు గ్రామపంచాయతీ సర్పంచ్‌లు పాల్గోన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబరు 25:** మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్ రమేష్ తో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని ఈ క్రమంలో మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, ఇతర అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతిరోజు తడి చెత్త, పొడి చెత్తలను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, నీటి నిల్వలు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలోని మండలాల తహసిల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో గల ఓటర్లకు నోటీసులు జారీ చేసి హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. భూ సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే ప్రక్రియలో గ్రామ నక్షాలు, వివిధ రకాల భూముల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 22 ఎ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. అనంతరం కాసిపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ 2026 హియరింగ్ ప్రక్రియ నిర్వహణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించాలని, అంటు వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రీ సర్వే, భూభారతి, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారం అంశాలపై సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కేంద్రంలోని హమాలివాడ ప్రాంతంలో వానర సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ భక్తాంజనేయ సాయి గణేష్ మండలి ద్వారా ఏర్పాటుచేసిన వినాయకుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వర్షం పడితే.. రహదారి బురదమయం..!

## లేండిగూడ--చొర్పల్లి మార్గంలో రాకపోకలకు అవస్థలు



**,లింగాపూర్ 25:** మండలంలోని లేండిగూడ నుంచి చొర్పల్లికి వెళ్లే మట్టి రహదారి వర్షాలతో బురదమయంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు పెందోర్ ప్రకాశ్ అన్నారు. రహదారిపై కనీస మరమ్మతులు చేపట్టకపోవడంతో వాహనాలు వెళ్లేందుకు వీలు లేకుండా మారిందని తెలిపారు. దీంతో గ్రామస్థులు చొర్పల్లికి కాలినడకన వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రతి వర్షాకాలంలో ఇదే సమస్య పునరావృతమవుతున్నా అధికారులు శాశ్వత పరిష్కారం చూపడం లేదని, అత్యవసర పరిస్థితుల్లో రోగులు, వృద్ధులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధికారులు వెంటనే రహదారిని పరిశీలించి తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని, శాశ్వతంగా రహదారి అభివృద్ధి పనులు చేపట్టి సమస్యకు పరిష్కారం చూపాలని పెందోర్ ప్రకాశ్ డిమాండ్ చేశారు. సమస్యను నిర్లక్ష్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

# డ్యూటీలో నిర్లక్ష్యం చేస్తే చర్యలే..!

### గిరిజన పాఠశాలల టీచర్లకు డీడీ జాదవ్ అంబాజీ వార్నింగ్






**తిర్యాణి 25:** గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని పాఠశాలల్లో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని టీచర్లు అంకితభావంతో పనిచేయాలన్నారు. శుక్రవారం తిర్యాణి మండలం గిన్నెధరి స్కూల్ కాంప్లెక్స్‌లో రొంపల్లి, దంతన్‌పల్లి, గిన్నెధరి పాఠశాల సముదాయాల ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు చదవడం, రాయడం, గణితం, భాషా నైపుణ్యాల్లో పటిష్ఠమైన పునాది వేయాలని, ఎఫ్ ఎల్ ఎన్ విధానాన్ని సమర్థంగా అమలు చేయడంతో పాటు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పాఠశాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, బోధనా ప్రణాళికలు, విద్యార్థుల అభ్యసన ఫలితాలను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రభుత్వం అందిస్తున్న యూనిఫామ్స్, నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు తదితర సామగ్రి విద్యార్థులకు సక్రమంగా అందేలా చూడాలన్నారు. ఐటీడీఏ పీఓ మంద మకరందు ఆదేశాల మేరకు గిరిజన సంక్షేమ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ప్రాథమిక విద్యే విద్యార్థుల భవిష్యత్తుకు పునాదని, ప్రతి టీచర్ తన బాధ్యతను గుర్తించి పనిచేయాలన్నారు. పాఠశాలల పనితీరును అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తారని, విధుల్లో నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం బయటపడితే నిబంధనల ప్రకారం శాఖాపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు.

**ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం...**

ఇటీవల జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు పొందిన గిన్నెధరి ఆశ్రమ పాఠశాల బాలికల ప్రధానోపాధ్యాయుడు నైతం కృష్ణారావును తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం (టీఎస్‌టీడబ్ల్యూటీయూ) ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ గోడం చందన్, ఏసీఎంఓ పూర్కా ఉద్దవ్, ఏటీడీఓ చిరంజీవి, జిల్లా క్రీడల అధికారి మడావి శేఖు, జీసీడీఓ కొట్నాక శకుంతల, ప్రధానోపాధ్యాయులు నైతం కృష్ణారావు, మడావి గోపాల్, కొట్నాక యాదవరావు, ఎస్సీఆర్పీలు వెడ్మ యశ్వంత్‌రావు, కనక కైలాష్, మడావి లచ్చు, కోర్వేత మనోహర్, రాథోడ్ రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వర్షానికి కొట్టుకుపోయిన బ్రిడ్జికి మరమ్మతులు



**తిర్యాణి 25:** గురువారం కురిసిన భారీ వర్షానికి మంగి గ్రామపంచాయతీ పరిధిలోని చిన్న బ్రిడ్జి కొంత భాగం కొట్టుకుపోయింది. దీంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా సర్పంచ్ రాయిసిడం వినోద్‌కుమార్ శుక్రవారం బ్రిడ్జి వద్ద మరమ్మతు పనులు చేపట్టించారు. దెబ్బతిన్న ప్రాంతాన్ని పరిశీలించి సిబ్బందితో పనులు చేయించారు. వర్షాల కారణంగా గ్రామంలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# సఖి కేంద్రం సేవలు మరింత సమర్థవంతంగా అందించాలి

### జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్




**కరీంనగర్ 25:** మహిళలకు రక్షణ, న్యాయ సహాయం, కౌన్సెలింగ్‌తో పాటు అవసరమైన సేవలను అందిస్తున్న సఖి వన్‌స్టాప్ సెంటర్ సేవలను మరింత సమర్థవంతంగా అందించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్ సూచించారు. శుక్రవారం ప్యానల్ అడ్వకేట్లతో కలిసి కరీంనగర్ సఖి వన్‌స్టాప్ సెంటర్‌ను సందర్శించిన ఆయన, కేంద్రంలో నమోదవుతున్న కేసులు, బాధితులకు అందుతున్న న్యాయ సహాయం, కౌన్సెలింగ్, వైద్య సహాయం, తాత్కాలిక ఆశ్రయం తదితర సేవలను అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లు, కేసు ఫైళ్లు, రికార్డులను పరిశీలించి, కేసుల పురోగతిపై సమీక్షించారు. షెల్టర్ రూమ్, కౌన్సెలింగ్ గదులు, పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతతో పాటు బాధితులకు సురక్షితమైన, గౌరవప్రదమైన వాతావరణం కల్పించాలని సూచించారు. ప్రొటెక్షన్ ఆఫీసర్, సఖి కేంద్రం ద్వారా దాఖలయ్యే గృహహింస కేసులను క్రమం తప్పకుండా సమీక్షిస్తూ బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత శాఖలు, లీగల్ కౌన్సిల్, సఖి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. బాధితుల గోప్యతను కాపాడుతూ వారి హక్కులు, అందుబాటులో ఉన్న న్యాయ పరిహారాలపై అవగాహన కల్పించాలని సూచించారు. న్యాయ సహాయం అవసరమైన బాధితులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మహేష్ తణుకు, ప్యానల్ అడ్వకేట్లు ఏ. కిరణ్ కుమార్, పెరుక రంగయ్య, సి.హెచ్. చంద్రప్రకాష్ రెడ్డి, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ దామెర లక్ష్మి, లీగల్ కౌన్సిలర్ ఎన్. సంధ్యారాణి, సోషల్ కౌన్సిలర్ రేణుక, కేస్ వర్కర్ పద్మ, సిబ్బంది పాల్గొన్నారు.

# వరుస పురస్కారాలతో కపిల్ ప్రతిభ




**ఉట్నూర్ 25:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు ఉపన్యాసకుడు, యువకవి ఎ.కపిల్‌ను వరుస సాహిత్య పురస్కారాలు వరించాయి. రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ సాహితీ సంస్థలు నిర్వహించిన కవితా పోటీల్లో ప్రతిభ కనబరిచి ప్రశంసలు అందుకున్నారు. తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ, ఉషోదయ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన పోటీలో మహాకవి గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకుని రచించిన కవితకు ప్రథమ విజేతగా నిలిచారు. ఆయనకు 'గుర్రం జాషువా సేవా సౌరభం' బిరుదును ప్రదానం చేశారు. డాక్టర్ బోయి భీమన్న జయంతి సందర్భంగా నిర్వహించిన కవితా పోటీలోనూ విశేష ప్రతిభ కనబరిచి 'డాక్టర్ బోయి భీమన్న చైతన్య దీప్తి' బిరుదుతో పాటు ప్రశంసాపత్రం అందుకున్నారు. గురజాడ వెంకట అప్పారావు జయంతిని పురస్కరించుకుని ఓ'జియుటీ సాహితీ విభాగం నిర్వహించిన ఆన్‌లైన్ కవితా పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి ప్రత్యేక ప్రశంసాపత్రాన్ని పొందారు. ఈ సందర్భంగా సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వి. రాఘవరావు, కార్యదర్శి కె. శంకర్‌రావు, మహిళా విభాగం బాధ్యులు పి.వి.ఎం. నాగజ్యోతి, గంపల బి.వి. గంగాభవాని కపిల్‌ను అభినందించారు. కళాశాలకు గర్వకారణం...కపిల్‌కు వరుస సాహిత్య పురస్కారాలు దక్కడం కళాశాలకు గర్వకారణమని ప్రిన్సిపాల్ టి. ప్రతాప్‌సింగ్ అన్నారు. బోధనతో పాటు సాహిత్య రంగంలోనూ రాణిస్తున్న ఆయనను అభినందించారు. తెలుగు విభాగాధిపతి ఎస్.కె. ముజీబ్ మాట్లాడుతూ కపిల్ సామాజిక స్పృహతో సాగిస్తున్న సాహితీ ప్రయాణం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సాయి ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు, సాహితీ మిత్రులు పాల్గొన్నారు.

# లక్కీ డ్రాలో ప్రశాంత్‌కు లడ్డూ



**జననినాదం, జైనూర్ 25:** మండలంలోని శివాజీనగర్‌లో గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం గణేశ్ మండపం వద్ద రూ.50 లక్కీ డ్రా నిర్వహించారు. ఇందులో విన్నేర్ ప్రశాంత్ విజేతగా నిలిచి లడ్డూను బహుమతిగా అందుకున్నారు. లక్కీ డ్రాలో స్థానికులు, భక్తులు ఆసక్తిగా పాల్గొన్నారు. విజేత ప్రశాంత్‌కు నిర్వాహకులు లడ్డూను అందజేసి అభినందించారు.

# ఎన్నికల్లో బస్ గుర్తుకు వోటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్



**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 25:** ఆర్టీసీ విలీనం,కార్మిక హక్కులు ఎంప్లాయిస్ యూనియన్ తోనే సాధ్యమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ అన్నారు.శుక్రవారం రోజున ఆసిఫాబాద్ డిపోలో ఎంప్లాయిస్ యూనియన్(ఎంఐజఅ) ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వలన ఆర్టీసీ నష్టాల్లోకి వెళ్లిందని అన్నారు,ఎన్నికల్లో ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించి,విలీనం చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మూడు సంవత్సరాల్లో కార్మికులను మోసం చేసిందని అన్నారు,ఇప్పటికైనా ఆర్టీసీ కార్మికులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు,ఆర్టీసీ కార్మిక హక్కులు ఇజ తోనే సాధ్యమని అన్నారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం,కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని,అధికారుల వేధింపులు తగ్గిస్తామని,పిఆర్సి డబ్బులు పెండింగ్లో ఉన్న ,అఊ డబ్బులు ఇప్పిస్తామని అన్నారు. బ్రెడ్ విన్నెర్స్ స్కీం కింద ఉద్యోగులను రెగ్యులర్ చేసిన ఘనత ఎంప్లాయిస్ యూనియన్ దే అని అన్నారు,డిపోలో కార్మికుల సమస్యలు పరిష్కారం చేసిన ఘనత ఇజ దేనని,ఎన్నికలలో కార్మికులు బస్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుచున్నాము,2017,2021,బకాయిలు ఉద్యోగులకు ఇప్పించిన ఘనత ఎంప్లాయిస్ యూనియన్ అని అన్నారు,అలాగే 2025 కు సంబంధించి మెరుగైన వేతన సవరణ చేస్తామని,గ్యారేజీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం.ఆర్టీసీ సంస్థ పరిరక్షణ కోసం ఆర్టీసీ కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కరిస్తాం,డ్రైవర్, కండక్టర్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని,అఊ డబ్బులు ఇప్పిస్తామని,గ్యారేజీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం ఆర్టీసీ సంస్థ పరిరక్షణ కోసం ఆర్టీసీ కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కరిస్తాం,కార్యక్రమంలో ఎంఐజఅ జిల్లా అధ్యక్షుడు టి. దివాకర్, ఇజ డిపో సెక్రటరీ ఏల్పుల అశోక్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఖీఖ సింగ్, రీజినల్ సహాయ కార్యదర్శి రఫిక్,గ్యారేజి కార్యదర్శి రవికుమార్తోపాటు తదితరులు పాల్గొన్నారు

# రిమ్స్ విషాదం.. మూలగూడలో కన్నీటి ఛాయలు



**,లింగాపూర్ 25:** ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో షార్ట్‌సర్క్యూట్‌తో ఏసీ పేలిన ఘటనలో చిన్నారులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో లింగాపూర్ మండలం కంచన్‌పల్లి పంచాయతీ పరిధిలోని మూలగూడకు చెందిన కొలం కుటుంబానికి చెందిన దుర్గాబాయి, మారుతి దంపతుల చిన్నారి మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. చిన్నారి మృతి విషయం తెలుసుకున్న జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్ శుక్రవారం మూలగూడకు వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తల్లిదండ్రులను ఓదార్చి ధైర్యం చెప్పారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. చిన్నారుల మృతి ఘటన తీవ్రంగా కలచివేసిందన్నారు. ఆసుపత్రుల్లో ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా విద్యుత్ వ్యవస్థలు, ఏసీ పరికరాలు, అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లను అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని కోరారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తగిన ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రమాదానికి గల కారణాలను పూర్తిస్థాయిలో విచారించి, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యనిర్వాహక సభ్యుడు మెస్రం బాది పటేల్, గుంనూర్–బి సర్పంచ్ ఆత్రం శేషునారాయణ్, కాంగ్రెస్ నాయకులు ఆత్రం అనిల్‌కుమార్, ఆడే ఆత్మరాం, మాజీ సర్పంచ్‌లు కనక జ్యోతిరాం, జాదవనాను, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# మల్లన్న సాగర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ లలో జిల్లా కలెక్టర్ పర్యటన



**సిద్దిపేట25:** కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం భూములు కోల్పోయిన నిర్వాసితులకు పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు శుక్రవారం ములుగు మండలం కొండపోచమ్మ సాగర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ మరియు గజ్వేల్ పట్టణంలో ముట్రాజ్ పల్లి పరిధిలోగల మల్లన్న సాగర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ లను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ రిజర్వాయర్ లకు అర్ అండ్ ఆర్ కాలనీల సమస్యలు చాలా కాలం నుండి పెండింగ్ లో ఉన్నాయని, నిర్వాసితులకు సంబంధించిన పరిహారం, పునరావాసం, ఆర్అండ్ఆర్ ప్యాకేజీలు, ఇళ్ల స్థలాలు, ఇతర పెండింగ్ అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి, వీటికి సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సంబంధించిన బడ్జెట్ మంజూరు కాగానే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ నిబంధనల ప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పెండింగ్ అంశాలను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రాజెక్టుల కోసం భూములు త్యాగం చేసిన నిర్వాసితులకు ప్రభుత్వం అందించాల్సిన ప్రయోజనాలు అర్హత మేరకు అందేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.కొండపోచమ్మ సాగర్ ఆర్ అండ్ ఆర్ కాలనీలో చెరువు పక్కన నిర్మాణం చేపడుతున్నారని చెరువు యొక్క ఎఫ్ టి ఎల్ బౌండరీ లు ఫిక్స్ చెయ్యాలని, దీనికి ఆనుకొని ప్లాట్స్ చెయ్యకూడదని ములుగు తహసిల్దార్ ను ఆదేశించారు.అర్ అండ్ ఆర్ కాలనీ నిర్వాసితుల పునరావాసం కోసం భూ సేకరణ చేసి ఎవ్వరికి కేటాయించకుండా, ఎలాంటి నిర్మాణం చేపట్టని భూములను వెంటనే అధీనంలోకి తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఇట్టి స్థలాలు ఆక్రమణకు, మరియు ఎలాంటి పంటలు వెయ్యకుండా ఎల్లప్పుడూ పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీఓ చంద్రకళ, సిద్దిపేట ఆర్డీఓ సదానందం, ఆయా మండల తహశీల్దార్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయా అర్ అండ్ ఆర్ కాలనీల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# శోభాయమానంగా గణనాథుడి నిమజ్జనం

### భక్త పారవశ్యంతో వినాయకుడికి వీడ్కోలు

### – అధిక ధర పలికిన లడ్డు



**సిర్పూర్(యు), సెప్టెంబరు 25:** మండలకేంద్రంలోని గణపతి నవరాత్రులు ముగిశాయి. ఆధ్యాత్మిక వాతావరణంలో గణనాథుని నిమజ్జన శోభయాత్ర కమనీయంగా ఘనంగా జరిగింది. శుక్రవారం మండలంలోని మండపాల్లో కొలువుదీరిన గణనాథులను భక్తులు "గణపతి బప్పా మోర్యా, అగల సంవత్సరం లావ్కర్ యా" అని నినదిస్తూ గణనాథుడిని నిమజ్జనం చేశారు. గణనాథుడు తిరిగి వచ్చే ఏడాది మరింత శుభఫలాలు ప్రసాదిస్తారని భక్తులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అనేక మండపాల్లో లడ్డూ వేలం పాటలు నిర్వహించగా మండలకేంద్రంలోని జరిగిన వేలం పాట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గిరిజనులు తమ ఉత్సాహాన్ని చాటుతూ వేలం పాటలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వెరవకుండా, ఎటువంటి వెనుకంజ వేయకుండా వేలం పాట పాడారు.లడ్డు రూ.20,101 అత్యధిక ధర పలికడం విశేషం. ఈ లడ్డును అనిల్ కుమార్ చేసుకున్నారు. గ్రామస్తులు, భక్తుల హర్షధ్వానాలు, అమితోత్సాహ ఆనందంతో పాల్గొని ఉత్సవ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. ప్రజలు భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జన కార్యక్రమాల్లో పాల్గొనగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిర్పూర్(యు) ఎస్ఐ కోమర్యయ ఆధ్వర్యంలో పోలీసులు కఠిన భద్రతా ఏర్పాట్లు చేశారు. ప్రధాన మార్గాలు, నిమజ్జన ప్రాంతాలు, బహిరంగ ప్రదేశాల్లో పోలీసులు విస్తృతంగా మోహరించారు. పోలీస్ సిబ్బంది వాహనాల రాకపోకలను సమన్వయం చేస్తూ భక్తులు సురక్షితంగా నిమజ్జనం చేసుకునేలా సహకరించారు.